క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు



ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పిస్తున్న హెచ్ఎం సూర్యనారాయణ

మునగపాక : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పిస్తున్నారని మునగపాక జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం కాండ్రేగుల సూర్యనారాయణ పేర్కొన్నారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. సోమవారం మునగపాకలో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరుతూ ఇంటింటి సర్వే చేస్తూ ప్రచారం నిర్వహించారు.

అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న కిల్లాడ ప్రసాదరావు

మునగపాక: ప్రతి విద్యార్థి చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కిల్లాడ ప్రసాదరావు కోరారు. వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల్లో భాగంగా సోమవారం మునగపాక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు దేశభక్తి గీతాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వికాసానికి, దేశభక్తిని పెంపొందించేందుకు దేశభక్తి గీతాలు దోహదపడతాయన్నారు. గ్రంథాలయాధికారి ఎల్.వి.రమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకోటి దుర్గా ప్రసాద్, పిల్లా జగదీష్ పాల్గొన్నారు.

నేడు విస్తృత స్థాయి సమావేశం

ఎస్.రాయవరం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి మంగళవారంతో నాలుగేళ్లు పూర్తి చేసుకుని ఐదో ఏట అడుగు పెడుతున్న శుభ తరుణంలో అడ్డురోడ్డు కూడలిలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తెలిపారు. అడ్డురోడ్డు కూడలిలో సోమవారం కార్యకర్తలు, నాయకులకు మరో మారు గుర్తు చేశారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు నాలుగు మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

ఎస్.రాయవరం : దార్లపూడి సమీపంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నట్టు ఎస్ఐ ప్రసాద్‌రావు సోమవారం తెలిపారు. చినగుమ్ములూరు గ్రామానికి చెందిన వ్యక్తి బెల్టు ద్వారా మద్యం విక్రయించేందుకు మద్యం తీసుకు వెళ్తున్నట్టు గుర్తించారు. ఈ మేరకు ఆ వ్యక్తి వద్ద నుంచి 6 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

యలమంచిలి : యలమంచిలి మున్సిపాలిటీ పరిధి రామ్‌నగర్ సచివాలయం పరిధిలో శేషుకొండ కాలనీలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే కన్నబాబు రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ ఆధ్వర్యంలో జరుగుతుందని మున్సిపల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి యలమంచిలి మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు హాజరవ్వాలని అధికారులు కోరారు.

ఘనంగా గూడెపమ్మ జాతర



గూడెపమ్మతల్లిని దర్శించుకుంటున్న గ్రామస్తులు

ఎస్.రాయవరం: పెట్టుగోళ్లపల్లి గ్రామంలో గూడెపమ్మతల్లి జాతర మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు.గ్రామస్తులు అమ్మవారిని ప్రతిష్ఠించిన రోజున ప్రతి ఏడాది ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈమేరకు అమ్మవారిని గ్రామస్తులు దర్శించుకుని పసుపుకుంకుమలు, చీర సారెలు సమర్పించారు.

హోరెత్తిన విజయోత్సవ ర్యాలీ

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా పార్టీ శ్రేణుల సందడి
- బైక్ ర్యాలీతో కదం తొక్కిన పార్టీ నాయకులు, అభిమానులు



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, నాయకులు

పాయకరావుపేట : రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. నియోజకవర్గ స్థాయిలో 4 మండలాలకు చెందిన నాయకులు ర్యాలీకి హాజరైనారు. ప్రారంభంలో శ్రీ పాండురంగ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరైనారు. పాండురంగ దేవస్థానం నుంచి పట్టణంలో మెయిన్‌రోడ్డు గుండా ర్యాలీగా బయలుదేరి అడ్డురోడ్డు వరకు వెళ్లారు. నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో బైక్‌లతో వచ్చిన నాయకులు, కార్యకర్తలతో పట్టణంలో కోలాహలం ఏర్పడింది. పండగ వాతావరణాన్ని తలపించింది. పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీ జెండాలు చేపట్టి జై జగన్, జై వైఎస్సార్‌సీపీ నినాదాలతో కేరింతలు కొట్టారు. పాయకరావుపేట నుంచి అడ్డురోడ్డు వరకు 25 కిలోమీటర్ల మేర బైక్ ర్యాలీ చేపట్టారు. ఎంతో ఆనందంగా నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో ఏపీ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల సంస్థ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పార్టీ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందు, పార్టీ అదనపు కార్యదర్శి దత్తుడు సీతాబాబు, గవర, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్లు కొణతాల శ్రీనివాసరావు, చోడిపల్లి శ్రీను, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, పార్టీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, పొడగట్ల పాపారావు, కొణతాల శ్రీనివాస్, పార్టీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ లంక సూరిబాబు, గోసల కాసులమ్మ, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనరు కొంకిపూడి రామకృష్ణ, ఎంపీపీలు ఇసరపు పార్వతీ తాతారావు, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, ఎస్.రాయవరం మండలం జెడ్పీటీసీ కాకర దేవి, ఎంపీపీ కోన లోవలక్ష్మి, నియోజకవర్గంలో గల ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

చంద్రబాబు మేనిఫెస్టోను ఎవరూ నమ్మరు

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను రాష్ట్ర ప్రజలు ఎవరూ నమ్మరని, అదొక బూటకపు మేనిఫెస్టో అని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ పాండురంగ దేవస్థానంలో పూజలు నిర్వహించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబునాయుడు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే నెరవేర్చకుండా ప్రజల్ని మోసం చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నింటినీ నేరవేర్చారన్నారు. పాలనలో సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోను లేని పథకాలు మన రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోను అభివృద్ధి చేస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేసి ఆర్థికంగా ఎదుగుదలకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పట్ల ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డిపై పూర్తి అభిమానంతో ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా మళ్లీ వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డికే సీఎంగా పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో పాయకరావుపేట నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ పట్టణ అభివృద్ధి మౌలిక వసతుల కల్పన కమిటీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పార్టీ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందు, పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి దత్తుడు సీతబాబు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, సింహాచలం దేవస్థానం ఆహ్వానితులు గోసల కాసులమ్మ, జనపరెడ్డి శేషారత్నం, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల పార్టీ అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, పొడగట్ల పాపారావు, కొణతాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ర్యాలీ విజయవంతంపై ఎమ్మెల్యే కృతజ్ఞతలు



అడ్డురోడ్డులో బైకు ర్యాలీ ముగిసిన తరువాత మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం : పాయకరావుపేట నుంచి అడ్డురోడ్డు వరకు ర్యాలీ విజయవంతం చేసిన ప్రతి కార్యకర్తకు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కృతజ్ఞతలు తెలిపారు. పాయకరావుపేట నుంచి ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కూడా బైకుపై ర్యాలీలో పాల్గొన్నారు. కార్యకర్తలను సమన్వయపరుస్తూ ప్రశాంతంగా ర్యాలీ నిర్వహించారు. ఎస్.రాయవరం, నక్కపల్లి, కోటఉరట్ల, పాయకరావుపేట మండలాల నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు వేల సంఖ్యలో ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు. అడ్డురోడ్డులో ర్యాలీ ముగిసిన తరువాత ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఇళ్లకు చేరుకోవాలని ఎమ్మెల్యే ప్రతి ఒక్కరికి పేరుపేరున చెప్పి కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో ఏపీ పట్టణార్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా వీసం రామకృష్ణం, వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందు, పార్టీ అదనపు కార్యదర్శి దత్తుడు సీతబాబురాజు పాల్గొన్నారు.

ర్యాలీకి తరలివెళ్లిన నేతలు



పాయకరావుపేట ర్యాలీకి తరలివెళ్లిన ఎస్.రాయవరం మండలం నేతలు

ఎస్.రాయవరం : వైఎస్సార్‌సీపీ పిలుపు నిస్తే స్వచ్ఛందంగా తరలివచ్చే కార్యకర్తలు ఉన్నారని జెడ్పీటీసీ కాకర దేవి అన్నారు. పాయకరావుపేటలో నియోజకవర్గం ర్యాలీ కార్యక్రమానికి ఎస్.రాయవరం మండలం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. జెడ్పీటీసీ జెండా ఊపి కార్యకర్తలను నియోజకవర్గ ర్యాలీకి సాగనంపారు. ర్యాలీకి తరలివెళ్లిన వారిలో వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందు, ఎంపీపీ కోన లోవలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, మండల సర్పంచ్‌లు సంఘ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, పేరిచర్ల లక్ష్మీపతిరాజు(శ్రీపతిరాజు)అద్దేపల్లి బొజ్జన్న,నూకునాయుడు, నాగంబోయిన శ్రీనివాసరావు, గరగా శ్రీనివాసరావు,కొర్ని రాజా రమేస్, పోచిన నరేష్, బొండా దివాణం, సర్పంచ్‌లు కొప్పిశెట్టి సత్యం, ధూళి శ్రీనిబాబు, భూపతి అప్పారావు, ఎంపీటీసీలు బాలం సూరిబాబు, బైపా శ్రీనివాసరావు, పెనుగొల్లు పీఏసీఎస్ చైర్‌పర్సన్ దోసపాత్రుని హనుమంతరావు ఉన్నారు.

వలంటీర్లు ప్రగతి రథ సారథులు



పేట బయ్యవరం గ్రామంలో వలంటీర్లను సత్కరించిన ఎంపీపీ బోదెపు గోవింద్, ప్రజాప్రతినిధులు

యలమంచిలి : వలంటీర్లు నిబద్ధతతో పని చేయడం ద్వారా పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ బోదెపు గోవింద్ అన్నారు. సోమవారం యలమంచిలి మండలం పద్మనాభరాజుపేట, పేటబయ్యవరం గ్రామంలో వాలంటీర్లుకు సేవామిత్ర, సేవారత్న ,సేవా వజ్ర అవార్డులు పొందిన వారికి ప్రశంసా పత్రంతో పాటు షీల్డ్ మెడల్స్ వేసి శాలువాతో ఘనంగా ఎంపీపీ బోదెపు గోవింద్, సర్పంచ్‌లు గొన్నాబత్తుల శివ, మొగలపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వలంటీరు వ్యవస్థ ద్వారా నేరుగా ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని అన్నారు. పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా వలంటీర్లు ఎంతో కృషి చేస్తున్నారని వలంటర్లను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నమ్ముకుని ప్రజల్లోకి వెళుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో వలంటీర్లకు మంచి భవిష్యత్‌ను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కల్పిస్తారని మరింత ముందుకు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైయస్సార్‌సీపీ ప్రభుత్వం మరలా అధికారంలోకి తీసుకు వచ్చేలా ప్రతి వలంటీరు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవి ప్రసాద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటకూటి శేఖర్ పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు

యలమంచిలి : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మున్సిపాలిటీ ఏఎస్ఆర్ కాలనీలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మతో కలసి సోమవారం పర్యటించారు. కాలనీలో ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కాలనీలో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అల్లూరి సీతారామరాజు కాలనీలో, కొక్కిరాపల్లి అగ్రహారంలో రూ.88 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన తారురోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి పట్టణంలో వైఎస్సార్ ప్రభుత్వం హయాంలో అత్యధిక నిధులు మంజూరు చేసి పలు అభివృద్ధి పనులు జరిగాయని, పట్టణంలో కొన్ని వార్డుల్లో డ్రైయినేజీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరావు, అర్రెపు గుప్తా, ఎంపీపీ బోదెపు గోవింద్, పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, రూరల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బ్యాంకుల్లో భద్రతా నియమాలు పాటించాలి

- విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- సీఐ షేక్ గఫూర్



బ్యాంక్ అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న సీఐ షేక్ గఫూర్, ఎస్ఐలు

యలమంచిలి : బ్యాంకుల్లో విధిగా భద్రతాపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని యలమంచిలి సీఐ షేక్ గఫూర్ అన్నారు. సోమవారం యలమంచిలి పట్టణ పోలీస్ కార్యాలయంలో వివిధ బ్యాంకుల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.

ఇటీవల బ్యాంకుల్లో జగరుగుతున్న చోరీల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామని, బ్యాంకుల్లో కూడా సీసీ కెమెరాలు, పటిష్ఠ స్ట్రాంగ్ రూమ్‌ల్లో విలువైన పత్రాలు, డాక్యుమెంట్స్ నగదు లావాదేవీలకు సంబంధించిన బంగారు వస్తువులు, ప్రత్యేక చర్యలతో నడుమ భద్రపరచాలని కోరారు. తరచూ బ్యాంకులకు వస్తున్న అపరిచిత వ్యక్తులను గుర్తించి తమకు సమాచారం తెలపాలన్నారు. బ్యాంకులు ఏటీఎంల వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ కె.పాపినాయుడు, రూరల్ ఎస్ఐ సన్నిబాబు పాల్గొన్నారు.

మునగపాక : దొంగతనాలు జరగకుండా ఉండేందుకు అవసరమయ్యే జాగ్రత్తలు తీసుకోవాలని యలమంచిలి సీఐ గఫూర్ కోరారు. మునగపాక పోలీసు స్టేషన్‌లో సోమవారం సాయంత్రం పలు బ్యాంకర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఏటీఎంలు, బ్యాంక్‌ల వద్ద దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఇందుకోసం ప్రతి బ్యాంక్ వద్ద సీసీ కెమెరాలతో పాటు రాత్రి సమయంలో సెక్యూరిటీ గార్డ్ ఉండేలా చూడాలన్నారు. అలాగే ఆలారమ్ సదుపాయం కల్పించుకోవాలన్నారు. దీనికి తోడు బ్యాంక్‌ల వద్ద ప్రజలను అప్రమత్తం చేసే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజల సొమ్ముకు భద్రత కల్పించాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. అలాగే సైబర్ మోసాలు పెరుగుతున్నాయన్నారు. ఎస్ఐ మహమ్మద్ ఆలీ సమావేశంలో పాల్గొన్నారు.

నిర్మానుష్యంగా మునగపాక మెయిన్‌రోడ్డు

మునగపాక : కొద్ది రోజులుగా ఎండ వేడిమి పెరిగిపోవడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఉదయం 10 గంటలు దాటిన తరువాత ఒక్కసారిగా వేడి పెరిగిపోవడంతో రాకపోకలు సాగించేవారు అవస్థలు పడుతున్నారు. కొద్ది రోజులుగా ఇవే పరిస్థితులు ఉన్నాయి. దీనిలో భాగంగా సోమవారం ఉదయం 11 గంటల తరువాత మునగపాక మెయిన్‌రోడ్డు నిర్మానుష్యంగా దర్శనమిచ్చింది. సాయంత్రం 4 గంటల వరకు వేడి తగ్గకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

సీఎంఏ పరీక్షలో కుల్వంత్ ప్రతిభ



ఆళ్ల సూర్య వెంకట రాజేష్ కుల్వంత్, గవర్ల అనకాపల్లి

మునగపాక : మండలంలోని గవర్ల అనకాపల్లికి చెందిన ఆళ్ల సూర్య వెంకట రాజేష్ కుల్వంత్ సీఎంఏలో మెరుగైన ప్రతిభ చూపడంతో మెడల్ అందుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గవర్ల అనకాపల్లికి చెందిన కుల్వంత్ సీఏగా పనిచేస్తున్నారు. కలకత్తాలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఇండియా 2022 జూన్‌లో పరీక్ష రాశాడు. ఈ పరీక్షలో కుల్వంత్ ఆల్‌ఓవర్ ఇండియాలో 13వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా ఏడాది తరువాత కుల్వంత్‌కు మెడల్ అందజేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన కుల్వంత్ సీఎంఏలో మెరుగైన ప్రతిభ చూపడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు పలువురు అభినందిస్తున్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలిచ్చినా ఓర్వలేని చంద్రబాబు



యలమంచిలిలో జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబురాజు



ర్యాలీలో పాల్గొన్న బొడ్డేడ ప్రసాద్, సుకుమారవర్మ తదితరులు

యలమంచిలి : పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటు పడుతున్న ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ అన్నారు. పేదలకిచ్చే సెంటు భూమి స్థలంలో శవాలను పూడ్చడానికి సరిపోదు అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వ్యాఖ్యలు చేయడం పేదలను అవమానించడమేనని అన్నారు. సుమారు 14 ఏళ్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు పేదలకు 14 పట్టాలైనా మంజూరు చేశారా , పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చారా.. అని ప్రశ్నించారు. ప్రజలకిచ్చిన మాట ప్రకారం వాగ్దానాలు పక్కాగా అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరిదే అని, రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడును, ఆయన కొడుకు లోకేష్‌ను ఆ సెంటు భూమి స్థలంలోనే పూడ్చడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద, బడుగు బలహీన వర్గాల సొంతింటి కల నెరవెర్చుతుంటే, ఓర్వలేని బుద్ధి చంద్రబాబునాయుడు చూపిస్తున్నారని అన్నారు. ఈ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సోమవారం యలమంచిలి పట్టణంలో ఎమ్మెల్యే కన్నబాబురాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆధ్వర్యంలో నాలుగు మండలాల వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో కలసి భారీ బైక్ ర్యాలీని ఏఎస్ఆర్ కాలనీ నుంచి యలమంచిలి పట్టణంలో వైఎస్సార్ విగ్రహం వరకు నిర్వహించారు. ఎమ్మెల్యే కన్నబాబురాజు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని, రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని అన్నారు. పేదలకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయడం తెలుగుదేశం పార్టీ నాయకులకు ఇష్టం లేక ఏదో విధంగా ప్రభుత్వంపై బురద జల్లడం పనిగా పెట్టుకున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు కూడా జగనన్న కాలనీల్లో ఇళ్లు మంజూరు అయ్యాయని, కుల మత రాజకీయ భేదాలు లేకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి ఎంపీపీ బోదెపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరావు, అర్రెపు గుప్తా, పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొద్దపు యర్రయ్యదొర, సేనాపతి రాము, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లెలను అభివృద్ధి చేసిన ఘనత సీఎం జగన్‌దే



గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

కోటవురట్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందిస్తూనే పల్లెల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తోందని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. ఆయన సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొడవటిపూడిలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.17.50 లక్షలతో నిర్మించిన వెల్‌నెస్ సెంటర్, రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడైనా ఇంతటి అభివృద్ధిని చూశారా అన్నారు. పల్లెల్లో పట్టణాలకు దీటుగా ప్రభుత్వ భవనాలను నిర్మించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నవరత్నాలలో భాగంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూనే గ్రామీణ స్థాయిలో సుపరిపాలన అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. సంక్షేమ పథకాల నిధులు మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలో ఒక్క బటన్ నొక్కి జమచేస్తున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నాయి. ప్రతి ఒక్కరూ విజ్ఞతతో ఆలోచన చేసి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డికి ఆశీస్సులు అందించి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. గతంలో చంద్రబాబు ఎటువంటి హామీలతో ప్రజలను మోసం చేశారో గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. నిరుద్యోగ భృతి హామీతో నిరుద్యోగ యువతను కూడా మోసం చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మళ్లీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేయాలనే ప్రణాళికతో మోసపూరిత హామీలతో సిద్ధమయ్యారని, తగిన విధంగా బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్. సీతారామరాజు, జెడ్పీటీసీ సిద్ధాబత్తుల ఉమాదేవి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, సర్పంచ్ కోసూరు అప్పారావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కిల్లాడ శ్రీనివాసరావు, ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దారు జానకమ్మ, పీఆర్ జేఈ వర్మ, మాజీ సర్పంచ్ బాలేపల్లి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, గొల్లు చిట్టిబాబు, పైల నాని, త్రినాథ్, ఎంపీటీసీ పెట్ల రాంబాబు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో వీధి దీపాల ఏర్పాటుకు కృషి

- మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి
- కౌన్సిల్ సమావేశంలో పలు అంశాలపై సభ్యుల తీర్మానం



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న రమాకుమారి

యలమంచిలి : మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జగనన్న కాలనీలకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారిని యలమంచిలి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు కోరారు. యలమంచిలి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఖాళీ స్థలాల్లో షాపుల నిర్మాణానికి మున్సిపాలిటీకి ఆర్టీసీ అధికారులు అనుమతులకు దరఖాస్తులు చేశారని వీటికి అనుమతులు ఇస్తే కాంప్లెక్స్ వద్ద పార్కింగ్‌కు ఇబ్బందులు కలుగుతాయని తెలపగా, తాత్కాలికంగా నిర్మించేవిధంగా నిబంధనలతో అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కో ఆప్షన్ సభ్యుడు దూది నర్సింహమూర్తి మాట్లాడుతూ యలమంచిలి పట్టణంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం నిధుల కొరత ఉండడం వల్ల తర్వాత ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ గుర్రప్ప కళ్యాణ మండపం నుండి కాంప్లెక్స్ వరకు మురుగు కాల్వల్లో సిల్టు తొలగించడానికి రూ.5 లక్షలు ఖర్చయినట్టు చూపించారని, దానికి సంబంధించిన వివరాలు గత సమావేశంలో అడిగినా నేటికీ అధికారుల నుంచి సమాధానం రాలేదని నిలదీశారు. కార్యక్రమంలో డిఇ వీరయ్య, మున్సిపల్ మేనేజరు ప్రభాకరరావు, వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరావు పాల్గొన్నారు.

నేడు జాబ్‌మేళా

మునగపాక : స్థానిక ఎంఎస్ఆర్ నేషనల్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉదయం 10గంటలకు ఐసీఐసీఐ ఆధ్వర్యంలో జాబ్ మేలా జరుగుతుదని నిర్వాహకులు తెలిపారు. బీఎస్సీ,బీకాం ,బీఏ తదితర చదువులు పూర్తి చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. ఏడాదికి రూ.2.6 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ప్యాకేజీ ఉంటుందన్నారు. 25 సంవత్సరాల లోపు వయస్సున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏపీ, తెలంగాణలో ఉద్యోగ సదుపాయం ఉంటుందన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ కోరారు. మరిన్ని వివరాలకు 9989282524, 9182020936 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

వలంటీర్లు అంకితభావంతో పనిచేయాలి



వలంటీర్లను సత్కరిస్తున్న సిరసపల్లి సర్పంచ్ ధనలక్ష్మి

మునగపాక : వలంటీర్లు అంకితభావంతో పనిచేయాలని టి.సిరసపల్లి సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి కోరారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా సోమవారం టి.సిరసపల్లిలో వలంటీర్లకు సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలని ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, వైఎస్సార్‌సీపీ నేత మద్దాల నాగప్పారావు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు కార్యక్రమంలో పాల్గొన్నారు.